క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



మహాముత్తారం: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30మంది లబ్ధిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుభద్ర, జెడ్పీటీసీ లింగమల్ల శారద, తహసీల్దార్ మాధవి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం



మహాముత్తారం: మండలంలోని ములుగుపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ జానిఖాన్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు తెలంగాణ వెంకటేశ్వర్‌రావు శుక్రవారం పరామర్శించి 50 కేజీల బియ్యం, 3వేలు నగదు అందజేశారు. అదేవిధంగా కాటారం డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అశోక్ బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహింపల్లి ఉపసర్పంచ్ శేఖర్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నేతకాని సమ్మేళనానికి తరలిరావాలి

కాటారం: నేతకాని మహర్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఎన్టీపీసీ రామగుండంలో నిర్వహించనున్న నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనానికి నేతకాని కులస్తులు అధిక సంఖ్యలో తరలిరావలని ఆ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొండగొర్ల గట్టయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమ్మేళనానికి పెద్దపల్లి ఎంపీ బొర్లకుంట వెంకటేశ్‌నేతతో పాటు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నన్న ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. నేతకాని కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఐఖ్యతను చాటాలని కోరారు.

కమిటీ ఎన్నిక



భూపాలపల్లి రూరల్: జిల్లా మహేంద్ర (మేదరి) యువజన సంఘం కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గైని రమేశ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ప్రకటించారు. యువజనసంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎకుల సాగర్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు శ్రీధర్‌లతో పాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిపృథ్వీ, నాయకులు లక్ష్మయ్య, పిల్లి రాయలింగు, పాడి రాజయ్య పలు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా శ్రీధర్



కాటారం: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) మండల కన్వీనర్‌గా మండలంలోని ఇబ్రహీంపల్లికి చెందిన మంథెన శ్రీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్ శుక్రవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా కన్వీనర్‌తో పాటు నాయకులకు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

విరాళం



కాటారం: మండల కేంద్రంలోని గారెపల్లి అభయాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పసుల లచ్చయ్య లచ్చమ్మ జ్ఞాపకార్థం పసుల బక్కవ్వ రూ.21,116 ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతను శాలువాతో సన్మానించారు. కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి, జక్కు మొగిలి, పసుల రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

భూపాలపల్లి అర్బన్: కంటి వెలుగు కార్యక్రమంలో అన్ని రకాల సౌకర్యలు కల్పించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని హన్మాన్‌నగర్‌లో పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కంటి వైద్య శిబిరంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్ కంటి పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్ధు, వైస్‌చైర్మన్ హరిబాబు, ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ ఉమాదేవి, మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్ అవినాష్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారంలో..

మహాముత్తారం: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు మీనాజిపేటలో రెండవ రోజు వైద్యసిబ్బంది రెండు గ్రామాల్లో పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించారు. మీనాజిపేటలోని కంటివెలుగు కేంద్రాన్ని తహసీల్దార్ మాధవి తనిఖీ చేసి వైద్యసిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. రెండు గ్రామాల్లో 237మందికి వైద్యపరీక్షలు నిర్వదహించి 153మందికి అద్దాలను పంపిణీ చేశారు. 29మందికి శస్త్ర చికిత్సకోసం రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, మమత, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వేణు తదితరులు ఉన్నారు.



భూపాలపల్లి అర్బన్: కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

టేకుమట్ల/రేగొండ: టేకుమట్ల, రేగొండ మండలాల్లో రెండో రోజు శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చిన వారికి కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి అద్దాలను అందించారు. రేగొండ కంటి వెలుగు కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి సామ్యూల్ హాజరై పర్యవేక్షించారు.

సద్వినియోగం చేసుకోవాలి

మహదేవపూర్: ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి జెడ్పీసీఈఓ రఘువరన్ అన్నారు. మండలంలోని అంబటిపల్లి గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీడీఓ శంకర్ నాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. శుక్రవారం 138 మంది పరీక్షలకు హాజరు కాగా 25 మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందని, 35 మందికి కంటి అద్దాల కొరకు సిఫారసు చేశామని డాక్టర్ జగదీష్ తెలిపారు. మాదాపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమంలో రెండవ రోజున 140 మంది హాజరు కాగా 75 మందికి అద్దాలు ఇచ్చామని, 20 మందికి ఆర్డర్ చేశామని 29 మందికి ఆపరేషన్ చేయాలని తెలిపారు.



భూపాలపల్లి అర్బన్: కంటి పరీక్ష చేసుకుంటున్న గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బుర్ర రమేశ్

వసతులు లేని కంటి వెలుగు శిబిరం

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కనీస వసతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరుగుదొడ్లు లేక వృద్ధులు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం 50 పడకల ఆస్పత్రి, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఉండంగా కనీస వసతులు లేని గ్రామపంచాయతీని ఎంపిక చేయడం అధికారుల తప్పిదంగా ప్రజలు భావిస్తున్నారు. వెంటనే కంటి వెలుగు కేంద్రాన్ని అన్ని వసతులు కలిగిన సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేయాలని స్థానికులు, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



మహదేవపూర్: శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీసీఈఓ రఘువరన్



మహాముత్తారం: మీనాజిపేటలో..



రేగొండ కంటి వెలుగు శిబిరంలో సామ్యూల్

స్కాలర్‌షిప్ విడుదల చేయాలి



ధర్నాలో పాల్గొన్న బీజేవైఎం నాయకులు

భూపాలపల్లి రూరల్: విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శశికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ అందించలేని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి పాపయ్య, రంజిత్, మధుకర్, రాకేష్, సాయి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆశీస్సులు ఉండాలి

భూపాలపల్లి రూరల్: పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజందరికీ ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి గుడి వద్ద శుక్రవారం బోరు పనులను ప్రారంభించి మాట్లాడారు. ముదిరాజ్‌ల కొరిక మేరకు గుడి వద్ద ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆదేశానుశారం, వైస్ చైర్మన్ హరిబాబు చొరవతో బోరు పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్‌యాదవ్, కౌన్సిలర్ మంగలిపల్లి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు పులి వేణుగోపాల్‌గౌడ్, వార్డు అధ్యక్షుడు మేసం రాజేందర్, గండి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు సొప్పరి గట్టయ్య, జోరు సుధాకర్, నరేష్ పాల్గొన్నారు.

ప్రాజెక్టు పేరుతో ప్రజాధనం వృథా

మహాముత్తారం: కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్లాది రూపాయలను సీఎం కేసీఆర్ వృథా చేశాడని ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మండలంలోని నర్సింగాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఒక్క ఎకరాకు కూడా నిరందించని ప్రాజెక్ట్ ఉండి ఏం ప్రయోజనం అన్నారు. 57 సంవత్సరాలకు పెన్షన్ అందిస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ వాటిని అమలుచేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి మేలు చేయని ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికి ఎం మేలు చేస్తారని విమర్శించారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా ఎవరి ప్రయోజనాల కోసం మార్చారో అర్థమవుతుందన్నారు. దాని వలన బీజేపి ప్రభుత్వానికి మేలు జరిగే విధంగా ఉదన్నారు. అంతకుంముందు మండలంలోని గండికామారం, పీకుడుపల్లి, బోర్లగూడెం, చింతలపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో వివిధ కారణాలతో మృతిచెందిన బానయ్య, లాల్యానాయక్, లచ్చయ్య కుటుంబాలను పరామర్శించారు. అనంతరం బోర్లగూడెం గ్రామ సమీపంలోని దేవాదూల పైప్‌లైన్ ద్వారా బోర్లగూడెం టేకుల చెరువు, పెగడపల్లి చెరువు,పోషంపల్లి ఎర్రకుంటలోకి యాసంగి పంటకు నీరందించేందుకు దేవాదూల ఇంటెక్ అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించారు. ఎంపీపీ సుభద్ర, జెడ్పీటీసీ లింగమల్ల శారద, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

రేపు యువజన కళా ఉత్సవ్



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న శ్రీధర్, రమేశ్

భూపాలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం–భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ నెల 22న హైదరాబాద్‌లోని నందమూరి తారక రామారావు కళా మందిరం, పబ్లిక్ గార్డెన్, నాంపల్లిలో నిర్వహించనున్న యువజన కళా ఉత్సవ్ వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా పౌరసంబధాల అధికారి కార్యాలయంలో డీపీఆర్‌ఓ శ్రీధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బుర్ర రమేశ్ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. మొదటిసారి ఐఎస్‌ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవ సంస్థ యువ రచయితలను ప్రోత్సహిస్తూ ఈ వేదికను ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు భేతి సునీల్‌యాదవ్, డీపీఆర్‌ఓ కార్యాలయ ఫొటోగ్రాఫర్ బిషాడి రాజు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలో రేపు (ఆదివారం) తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కార్యాలయ భవన ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ యువ నాయకులు పిలుపునిచ్చారు. యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో సీనియర్ యువ నాయకుడు రత్నం అవినాష్ మాట్లాడుతూ.. ఏరియాలో నూతనంగా నిర్మించిన భవన ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరుకానున్నట్లు తెలిపారు. కారుణ్య నియామాకాలు పొందిన యువ కార్మికులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

గణపురం: అధికారులు సమష్టిగా పనిచేసి మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కావటి రజిత అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలానికి చెందిన ఆయా శాఖల అధికారులు మూడు నెలలుగా నిర్వహించిన పనులపై ప్రగతి నివేదికలను తెలుపగా, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే ముందు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారులు ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల వద్దకు చేరేలా పని చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గండ్ర పద్మసత్యానారాయణరావు, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీఓ అరుంధతితో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

క్యాలెండర్ల ఆవిష్కరణ

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియా సింగరేణి ఎస్సీ, ఎస్టీ యూనియన్ క్యాలెండర్‌ను ఏరియా జీఎం శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచీ ఉపాధ్యక్షుడు బండెల చందర్‌రావు, నాయకులు నాగేశ్వర్‌రావు, ఎంవీ రావు, వెంకటయ్య, చంద్రశేఖర్, కుమారస్వామి, కృష్ణస్వామి పాల్గొన్నారు.

చిట్యాల: మండల పద్మశాలీ వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సొసైటీ మండల అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్, ఎంపీపీ వినోదవీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కట్కూరి నరేందర్, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు కట్కూరి పద్మ, సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కోశాధికారి సామల రాజేందర్, ఉపాధ్యక్షుడు సామల రమేష్, ఆడిట్ సభ్యుడు చిప్ప విశ్వనాథం, సభ్యులు నాగుల రమేష్, క్యాథమ్ మార్కండేయ, చింతకింది దశరథం, సామల యాదగిరితో పాటు తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి అర్బన్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న జీఎం, నాయకులు

మహదేవపూర్: మండల కేంద్రంలో డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం మండల అధ్యక్షుడు మడక మధు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సారంగపాణి, మండల అమాలి సంఘం నాయకులు కాలినేని రాములు, ధర్మయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

మల్హర్: మల్హర్ మండలం తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిసాగింది. పూర్తి స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకాకపోవడంతో నామమత్రంగా సాగించారు. మండలంలో ఏడుగురు ఎంపీటీసీలుకుగాను ఎంపీపీ, ముగ్గురు ఎంపీటీసీలు, మండల కోప్షన్ సభ్యుడు, కొంత మంది అధికారులు మాత్రమే హాజరైయ్యారు. అలాగే 15 మంది సర్పంచ్‌లుకుగాను 10 మంది సర్పంచ్‌లు హాజరు కాగా సభ ప్రారంభం కాగానే కొంత మంది సర్పంచ్‌లు వెళ్లి పోయారు. రైతుబంధు 10 ఎకరాల వరకు ఇవ్వడం మంచిదని కొంత మంది సభ్యులు సభా దృష్టికి తీసుకవచ్చారు. అలాగే కస్తూరిబాలో మధ్యాహ్న భోజనంలో జాగ్రత్తలు, గ్రామల్లో తాగునీటి లీకేజీలపై, రుద్రారం గ్రామంలో నీటి కొరత గురించి, పోలింగ్ బూత్‌లపై, మీసేవ ఏర్పాటుపై సభ్యులు చర్చిచారు. సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధులు, కొంత మంది అధికారుల డుమ్మాకొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమావేశాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, జెడ్పీటీసీ కొమల, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, ఎంపీడీఓ నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మల్హల్‌రావు

ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

చిట్యాల: జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఏపీడీ మంజులదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రతిఒక్కరు జాబ్ కార్డుకు తమ ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకునే విధంగా మండల అధికారులు చొరవ చూపాలన్నారు. ఎంపీడీఓ రామయ్య, ఏపీఓ హలీంపాషా, టీఏలు, సుధాకర్, స్రవంతి, స్వామి తదితరులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఏపీడీ మంజులదేవి

వినియోగదారులపై భారం సరికాదు

భూపాలపల్లి అర్బన్: ప్రతి నెలా ఇంధన సర్దుబాటు పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారం మోపడం సరికాదని, వెంటనే సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెలా ఇంధన సర్దుబాటు చార్జీలను పెంచుకోవచ్చని, ఈ పెంపుదలకు రెగ్యులరేటరీ కమిషన్ అనుమతులు అవసరం లేదని తెలుపుతూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డిస్కాంలు)లకు విద్యుత్ నియంత్రణ మండలి స్వేచ్ఛ కల్పించడంపై సీపీఎం పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నదన్నారు. 2018 నుంచి 2022 వరకు రెగ్యులేటరీ కమీషన్ టారీఫ్ నిర్ణయించలేదని, డిస్కాంలు ఎలాంటి టారీఫ్ ప్రతిపాదనలు ఇవ్వలేదన్నారు. ఈ నాలుగేళ్ల బాకీలు రూ.33వేల కోట్ల వసూళ్లకు 2022–23లో టారీఫ్ ప్రతిపాదనలో ఎలాంటి సూచనలు ఇవ్వలేదన్నారు. రెగ్యులేటరీ కమిషన్ అనుమతి లేకుండానే డిస్కాంలు గత సంవత్సరం ×డెవలప్మెంట్ ఛార్జీల్లు పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు వేసి వేల కోట్ల రూపాయలను అక్రమంగా వసూలు చేసినట్లు ఆరోపించారు. రానున్న ఫిబ్రవరిలో విద్యుత్ ఛార్జీల పెంపుపై బహిరంగ విచారణ ఉన్నందున, జనవరి 30లోపు విద్యుత్ ఛార్జీల పెంపుపై డిస్కాంల ప్రతిపాదనలపై అభ్యంతరాలను తెలియజేయాలని రెగ్యులేటరీ కమిషన్ ప్రకటించిందన్నారు. అనేకమంది అభ్యంతరాలు కూడా తెలియజేస్తున్నారని, ఫిబ్రవరిలో జరిగే బహిరంగ విచారణలో టారీఫ్‌లు నిర్ణయించే వరకు వినియోగదారుల నుంచి ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయరాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు కంపేటి రాజయ్య, రమేష్, రాజేందర్, కిరణ్, రాజయ్య, రజాక్, కిట్టు, రఫీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు



వరినారు పంచుతున్న మహిళ రైతు



ట్రాక్టర్‌తో పొలాన్ని దమ్ము చేస్తున్న రైతు

ముమ్మరంగా యాసంగి వరినాట్లు

మహాముత్తారం: వారం రోజుల నుంచి మండలంలోని పలు గ్రామాల్లో యాసంగి వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. శుక్రవారం మండలంలోని మహాముత్తారం, నర్సింగాపూర్, నల్లగుంట మీనాజిపేట, వజినపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో రైతులు కూలీలతో వరినాట్లు వేయిస్తున్నారు. మండలంలో ఈ యాసంగిలో సుమారు 5వేల ఎకరాల్లో నాట్లు వేయనున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు అంచన వేస్తున్నారు.